# అనుబంధము 2

# సత్యవాక్యాన్ని సరిగా విభజించడానికిగాను చదివే సహాయము

"దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను (విభజించువానిగాను) నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము" (2 తిమోతి 2:15).

సత్యవాక్యాన్ని (బైబిలును) సరిగా విభజించడం చాలా ప్రాముఖ్యం. తక్కిన విషయాలతోపాటు, పాత నిబంధన క్రొత్త నిబంధనల మధ్యగల వ్యత్యాసం అర్థం చేసికొనడం అవసరమని దాని అర్థం. పాత నిబంధన నీడ, క్రొత్త నిబంధన నిజ స్వరూపం (హెబ్రీ. 10:1). పాత నిబంధన "మేకులతో సిలువకు" కొట్టబడింది, మరియు క్రొత్త నిబంధన చట్టము నేడు ఆత్మసంబంధముగా (జనులను) బద్ధులనుగా చేస్తుంది (కొలస్సీ. 2:14). పాత నిబంధన (మాదిరిని) ఉదాహరణలను చూపుటలోను, దేవుడు ఎల్లవేళలా తన వాగ్దానాలను ఎలా నెరవేర్చుతాడు అని తెలుపుటలోను విలువైనదైయుంది (1 కొరింథీ. 10:6). పాత నిబంధనలో దేవుడు చేసిన (కొన్ని) వాగ్దానాలు క్రొత్త నిబంధనలో నెరవేర్చబడ్డాయి. (పేజీ 264లో ఉన్న చార్టును పఠించు.)

## సత్యవాక్యమును సరిగా విభజించుట

## 2 తిమోతి 2:15

| పాత నిబంధన<br>**వాగ్దానములు చేయబడ్డాయి**<br>(ఆది. 3:15; 12:3) | క్రొత్త నిబంధన<br>**వాగ్దానములు నెరవేర్చబడ్డాయి** |
|---|---|
| 1. రాజ్యము స్థాపింపబడవలసియుంది (దానియేలు 2:44) | మార్కు 9:1; అపో. 1:8; 2:1-4; లూకా 22:29, 30; 1 కొరింథీ. 11:23 |
| 2. దేవుని మందిరం కట్టబడవలసి యుంది (యెషయా 2:2, 3) | హెబ్రీ. 10:21; 1 తిమోతి 3:15 |
| అది "అంత్యదినములలో" అయ్యుంటుంది | అపో. 2:16, 17; హెబ్రీ. 1:1, 2 |
| అది యెరూషలేములో ఆరంభమౌతుంది | లూకా 24:46, 47; అపో. 1:4-8 |
| సమస్త జనములకు ప్రవేశముంటుంది | అపో. 2:9; రోమా 1:16 |
| 3. క్రీస్తు రాజైయుంటాడు (యిర్మీయా 23:5, 6) | మత్తయి 28:18; అపో. 2:29-33 |
| 4. క్రొత్త నిబంధన ఆచరణలో ఉంటుంది (యిర్మీయా 31:31) | మత్తయి 16:18, 19; అపో. 2:36-38; హెబ్రీ. 9:15-17 |
| 5. పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడాలి (యోవేలు 2:28) | అపో. 2:16-21 |

**సంఘమును గూర్చి చేయబడిన వాగ్దానములన్నియు అపో. 2లో నెరవేర్చబడ్డాయి, అది పెంతెకొస్తను ఒక్క దినంలో జరిగిన సంగతులను దాఖలు చేసింది.**

అపో. 2కి **ముందు** రాజ్యమును గూర్చి మాట్లాడిన ప్రతి లేఖనము, అది యింకా **భవిష్యత్తులో** ఉన్నట్టు చెప్పింది (యెషయా 2:2-4; మీకా 4:1, 2; దానియేలు 2:44; మత్తయి 3:1, 2; 6:9, 10; 16:18; మార్కు 9:1)

**అపో. 2: పెంతెకొస్తు**

అపో. 2 **తరువాత** రాజ్యమును గూర్చి మాట్లాడిన ప్రతి లేఖనము, అది **ఉనికిలోనికి** వచ్చినట్టు చెప్తుంది (అపో. 2:47; కొలస్సీ. 1:13, 14).

**బైబిలు ప్రకారం ఒక క్రొత్త స్థానిక సంఘాన్ని ఎలా నిర్వహించాలి?**

**ఒక స్వతంత్రమైన చేరిక (సభ)గా –** ప్రభువు సంఘముయొక్క ప్రతి స్థానిక సంఘము స్వతంత్రమైన యూనిట్టై యుంటుంది. ఒక స్థానిక సంఘంపై మరొక స్థానిక సంఘం ఎన్నడూ ఉండదు. సంఘముల యొక్క ఆర్గనైజేషన్ అనేది లేనే లేదు. సరిగదా, స్థానిక సంఘాన్ని మించిన ఆర్గనైజేషన్ ఏదీలేదు.

**క్రీస్తు యొక్క శరీరంగా –** బైబిల్లో సంఘము "క్రీస్తు శరీరమని" పిలువబడింది. ఇలాటి అలంకారపు భాషలో "క్రీస్తు శరీరమునకు శిరస్సై" యున్నాడు (కొలస్సీ. 1:18; ఎఫెసీ. 1:22). భౌతిక దేహంలోని ప్రతి అవయవానికి ఒక ప్రత్యేకమైన పని ఎలా ఉందో, అలాగే క్రీస్తు శరీరానికి కూడా. సంఘంలోని ఏ సభ్యుడు కూడా మరొకని కంటే ప్రాముఖ్యమైనవాడు కాదు. అందరికి వారి వారి స్థానాలు ఉన్నాయి. సంఘమనే, ఆ సర్వశరీరానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు ప్రతి ఒక్కరు తమతమ పరిమాణం చొప్పున పని చేయాలి.

**క్రీస్తు ఏకైక శిరస్సుగా –** క్రీస్తు "సంఘమునకు శిరస్సై" యున్నాడు గనుక సర్వాధికారం గలవాడైయున్నాడు (మత్తయి 28:18). సంఘ నిర్మాణాన్ని ఎవడూ మార్చకూడదు, ఎందుకంటే అలా మార్చడానికి ఎవనికీ అధికారంలేదు.

**పెద్దల యొక్క నాయకత్వం క్రింద ఉండాలి –** స్థానిక సంఘం సంఖ్యలోను ఆత్మ సంబంధమైన పరిపక్వానికి వచ్చి చేరుకున్నప్పుడు, స్థానిక సంఘంలోనుండి పెద్దలగా సేవ చేయడానికిగాను పురుషులను నియమించాలి. ఈ మనుష్యులు స్థానిక సంఘంచేతనే కోరుకోబడవలసి యుంటారు, వారు తమ్మును తాము నియమించుకొనేవారు కారు. వారు మందను కాయువారు గనుక, పెద్దలే "కాపరులని" (1 పేతురు 5:1–5) కూడా పిలువబడ్డారు. ఈ పెద్దలకు ఉండవలసిన యోగ్యతలు 1 తిమోతి 3:1–8లోను, తీతు 1:5–8లోను ఉన్నాయి. పెద్దలుగాని, పరిచారకులుగాని నియమింపకుండగనే సంఘము స్థాపింపబడవచ్చు. మొదటిలో వారు లేకుండగనే అది (సంఘం) ఉండాలి, ఎందుకంటే ఈ సామర్థ్యాలు కలిగి సేవచేయడానికి (అనేక) సంవత్సరాల అనుభవంగుండా వారు మంచిగా యోగ్యతకలిగినవారై యుండాలి.

**సేవ చేయడానికి పరిచారకులను నియమించడంలో –** స్థానిక సంఘానికి పరిచర్య చేసేలా పరిచారకుల యొక్క పనికి కూడా పురుషులను నియమించాలి. వారు పెద్దల క్రింద పని చేస్తూ ఉంటారు (ఫిలిప్పీ. 1:1; అపొ. 20:28). వారి యోగ్యతలు 1 తిమోతి 3:8–13లో యివ్వబడ్డాయి.

## క్రైస్తవ పురుషుడు

అనేక విధాలుగా, క్రైస్తవ స్త్రీలకు ఏ బాధ్యతలైతే ఉన్నవో క్రైస్తవ పురుషులకు కూడా అవే ఉన్నాయి. ఇద్దరు సంఘ కార్యక్రమాలకు నమ్మకంగా హాజరుకావాలి (హెబ్రీ. 10:25), కానుకలు సమర్పించుటలో ధారాళంగా ఉండాలి (1 కొరింథీ. 16:2), పవిత్రమైన జీవితాలు జీవించాలి (యాకోబు 1:27), సువార్త వ్యాపకం చేయాలి (మత్తయి 28:19, 20), బైబిలు పఠించాలి (2 తిమోతి 2:15; అపొ. 17:11 చూడు), మరియు ఆత్మసంబంధంగా ఎదగాలి (1 పేతురు 2:2).

### క్రైస్తవ పురుషులు ఏమి చేయకూడదు:

1. అతడు తన భార్యను పిల్లలను తిట్టకూడదు (ఎఫెసీ. 5:25-31; 1 పేతురు 3:7; 1 థెస్స. 2:11).
2. అతడు బలత్కారియై యుండకూడదు (రోమా 12:18).
3. అనాచారిగా యుండకూడదు (1 కొరింథీ. 6:18, 19).
4. భోగేచ్ఛలను వెదకకూడదు (2 తిమోతి 3:4; తీతు 3:3).
5. అతడు ఉద్వేగములేనివాడై లేక భావోద్రేకాలు లేనివాడై యుండకూడదు (లూకా 22:62; యోహాను 11:35; అపొ. 20:37).

### క్రైస్తవ పురుషుడు ఏమి చేయాలి:

1. సంఘములోని నాయకత్వానికి అతడు బాధ్యుడు (1 తిమోతి 2:8-15; 1 కొరింథీ. 14:33, 36).
2. తన కుటుంబాన్ని ప్రేమతో నడిపించువాడైయుండాలి (ఎఫెసీ. 5:21-33; కొలస్సీ. 3:18-21; 1 పేతురు 3:1-6; 1 కొరింథీ. 11:2-5).
3. కుటుంబం యొక్క భౌతిక, ఆత్మసంబంధమైన అవసరతలను తీర్చువాడై యుండాలి (1 తిమోతి 5:8).
4. తన బిడ్డలు సరిగా పెంచబడేలా చూడాలి (ఎఫెసీ. 6:4).

## పురుషులకు క్రొత్త నిబంధన "ఆదర్శాలు"

1. క్రైస్తవ పురుషులందరు సంఘపు పెద్దలకున్న యోగ్యతలకొరకు ప్రయాసపడాలి. (పేజీ 268లో చూడు.)
2. ప్రభువైన యేసువలె వారు సేవ చేసే-నాయకులైయుండాలి (లూకా 22:27).
3. బర్నబావలె, ఆర్థిక విషయాలలో ఔదార్యంగలవారై యుండాలి, మరియు మాటలయందు ప్రోత్సహించేవారు (హెచ్చరించేవారు) అయ్యుండాలి (అపొ. 4:36, 37).
4. ఫిలేమోనువలె, సాటి క్రైస్తవులకు తమ గృహాలను తెరిచేవారైయుండాలి (ఫిలే. 2). సహోదరుల క్షేమం కొరకు వ్యక్తిగతమైన విభేదాలు ప్రక్కన పెట్టివేయాలి (ఫిలే. 10-20).

# క్రైస్తవ స్త్రీ

**లేఖనానుసారంగా క్రైస్తవ స్త్రీలు ఏమి చేయకూడదు:**

1. సంఘకూడికలలో నాయకత్వం చేయకుండ ఆమె పరిమితి చేయబడింది (1 కొరింథీ. 14:34, 35; 14:19, 23, 26, 28లను కూడా చూడు. ప్రీచర్స్ కూడికలలో మాట్లాడతారు, గనుక క్రైస్తవ స్త్రీలు ప్రీచర్లై యుండరాదు.
2. పురుషుల మీద అధికారం చేయకుండ ఆమె పరిమితి చేయబడింది; గనుక ఆమె పెద్దగాగాని, పరిచారకునిగాగాని ఆమె పనిచేయ వీలుపడదు (1 తిమోతి 2:12; 3:2).
3. ఆమె తన భర్త యొక్క అధికారాన్ని నిరాకరింపకుండేలా పరిమితి చేయబడినట్టు కన్పిస్తుంది (1 కొరింథీ. 11).

**లేఖనానుసారంగా క్రైస్తవ స్త్రీ ఏమి చేయవచ్చు:**

1. పురుషునిమీద అధికారం చేయని పనులలో నడిపించడానికి ఆమె పరిమితి చేయబడలేదు.
2. స్త్రీలకు, పిల్లలకు బోధించే విషయంలో ఆమె పరిమితి చేయబడలేదు. కొన్ని పరిస్థితులలో ఆమె ఉపదేశింపవచ్చు, లేక పురుషులకు ఉపదేశించుటలో సహాయపడవచ్చు (అపొ. 18:24-28; తీతు 2:4).
3. వ్యక్తులను క్రీస్తు వద్దకు నడిపించే వ్యక్తిగతమైన పరిచర్య విషయంలో ఆమె పరిమితి చేయబడలేదు.
4. సంఘం కొరకు పనిచేయకుండ ఆమె పరిమితి చేయబడలేదు, లేఖనానుసారంగా సరియైన ఏ పనియైనను చేసి, జీతం సహితం పుచ్చుకోవచ్చు.

## స్త్రీలకు క్రొత్త నిబంధన "ఆదర్శాలు"

1. స్త్రీలు ప్రభువైన యేసును వెంబడించి, తన ఉపదేశంలో వారు ఆయనను ఆర్థికంగా బలపరచడానికి సహాయపడ్డారు (మత్తయి 27:55; లూకా 8:1-3).
2. ప్రభువు పాదాలవద్ద కూర్చుండి, లాజరు సహోదరియైన మరియ ఆయన మాటలు వింటూ ఉండేది. (లూకా 10:39, 42).
3. మగ్దలేనే మరియ ప్రభువును భక్తి కలిగి వెంబడించేదైయుండి, (మృతులలోనుండి) లేచిన ప్రభువును గూర్చి యితరులకు తెలియజేయాలని తాపత్రయపడింది (యోహాను 20:1-18).
4. దొర్కా, లేక తబిత "సత్క్రియలను, ధర్మ కార్యాలను" చేస్తూ ఉండేది (అపొ. 9:36).
5. ఫీబే "సంఘ పరిచారకురాలు" పౌలుకు సహాయకురాలు (రోమా 16:1, 2).
6. ప్రిస్కిల్ల నమ్మకమైన భార్య, అపొస్తలుని యొక్క జతపనికత్తె, మరియు ఒక మిషనెరి. తన భర్తతోకూడ, తన యింటనే సంఘ కూడికను జరుగనిచ్చింది (రోమా 16:3-5; అపొ. 18:1-3; అపొ. 18:24-28).

## పెద్దలు ఏమైయుండాలో
## క్రైస్తవులందరు అదే అయ్యుండాలి

| పెద్దలు | గుణ విశేషణము | క్రైస్తవులెల్లరు |
|---|---|---|
| 1 తిమోతి 3:2 | నిందారహితుడు (లోపము లేనివాడు) | 1 తిమోతి 5:7; 6:14 |
| 1 తిమోతి 3:2 | మితానుభవుడు (జాగ్రత్తగలవాడు) | 1 పేతురు 1:13; 4:7; 5:8 |
| 1 తిమోతి 3:2 | మర్యాదస్థుడు (న్యాయమైనవాడు) | తీతు 2:2, 5; రోమా 12:3 |
| 1 తిమోతి 3:2 | అతిథి ప్రియుడు | రోమా 12:13; హెబ్రీ. 13:12 |
| 1 తిమోతి 3:2 | బోధింపతగినవాడు | హెబ్రీ. 5:12 |
| 1 తిమోతి 3:3 | మద్యపాని కానివాడు (త్రాగుబోతు కానివాడు) | తీతు 2:3; ఎఫెసీ. 5:18 |
| 1 తిమోతి 3:3 | సాత్వికుడు (ఓర్పుగలవాడు) | ఫిలిప్పీ. 4:5; కొలస్సీ. 3:13; తీతు 3:2 |
| 1 తిమోతి 3:3 | కొట్టువాడుకాక (జగడగొండికాని, తగవులకు పోని) | యాకోబు 4:2; 2 తిమోతి 2:24 |
| 1 తిమోతి 3:3 | ధనాపేక్ష లేనివాడు | 1 తిమోతి 6:10; 2 తిమోతి 3:2 |
| 1 తిమోతి 3:4 | సంపూర్ణమాన్యత కలిగి, స్వాధీనంలో ఉండే పిల్లలు గలవాడు | ఎఫెసీ. 6:1-4 |
| 1 తిమోతి 3:7 | వెలుపటి వారియెడల మంచి సాక్ష్యముగలవాడు | 1 పేతురు 2:12-16 |
| తీతు 1:8 | నీతిమంతుడు (ధర్మానుసారమైనవాడు) | కొలస్సీ. 4:1 |
| తీతు 1:8 | పవిత్రుడు (భక్తిగలవాడు) | ఎఫెసీ. 4:24; 1 తిమోతి 2:8 |
| తీతు 1:8 | ఆశానిగ్రహము గలవాడు (మితమైనవాడు) | తీతు 5:23 |

పెద్దలకు తప్పక ఉండవలసిన మూడు యోగ్యతలు తక్కిన క్రైస్తవులకు ఉండనవసరం లేదు. పెద్ద "ఏకపత్ని పురుషుడై" యుండాలి. "విశ్వాసులైన పిల్లలుగలవాడై" యుండాలి. మరియు అతడు క్రొత్తగా చేరినవాడైయుండ కూడదు (1 తిమోతి 3:2, 6; తీతు 1:6). (వివాహం చేసుకొన్నవారికి ఒకే భర్త లేక భార్య ఉండవలసియుంటుంది, కాని వివాహితులు కాని పురుషులు సహితం క్రైస్తవులైయుండవచ్చు.)